నమస్తే తెలంగాణ
Telangana Today


# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, ఆదివారం 1 డిసెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# యునెస్కో పిలుపు.. ప్రపంచ దేశాల ప్రచారం

### ఓరెక్ హైపర్‌సోనిక్ బాలిస్టిక్ మిసైల్ ప్రయోగం



**వార్తల్లో ఎందుకు?**

- కొత్తగా తయారు చేసిన ఓరెష్నిక్(Oreshnik) మిస్సైల్‌ను కొన్ని రోజుల క్రితం ఉక్రెయిన్‌కు చెందిన రక్షణ కేంద్రం డ్నిప్రోపెట్రోవిస్క్‌పై రష్యా ప్రయోగించింది.
- ఈ కొత్త తరహా హైపర్‌సోనిక్ క్షిపణి గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని వివరాలు వెల్లడించారు. సోవియెట్ కాలం నాటి రష్యన్ మిసైల్ టెక్నాలజీతో కాకుండా కొత్త తరహా టెక్నాలజీతో ఈ క్షిపణిని ప్రస్తుత కాలానుగుణంగా పరిస్థితుల్ని ఎదుర్కొనే రీతిలో రూపొందించినట్లు పుతిన్ వెల్లడించారు.
- ఇది ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ మిసైల్(IRBM).
- ధ్వని వేగం కంటే 10 రెట్ల వేగంతో ప్రయాణించగలదు.
- 5 వేల కిలోమీటర్ల లోపు ఉన్న లక్ష్యాలను ఈ క్షిపణి అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు.
- కనీసం ఆరు నుంచి 8 న్యూక్లియర్ లేదా కన్వెన్షనల్ వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలిగే సామర్థ్యం దీనికి ఉంది.
- కట్టింగ్-ఎడ్జ్ హైపర్‌సోనిక్ టెక్నాలజీ, అత్యాధునిక సాంకేతికతతో ఈ క్షిపణిని తయారు చేశారు.
- రష్యాలో దొరికే 'హాజిల్ నట్' అనే డ్రైఫ్రూట్ మొక్క పేరిట ఈ క్షిపణికి ఓరెష్నిక్ అనే పేరు పెట్టారు.



### ప్రపంచ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం

- అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం (International day for the Elimination of Violence against Women) ఏటా నవంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటారు.
- 2024 థీమ్: #NoExcuse. UNiTE to End Violence against Women'.
- రోజురోజుకూ పెరుగుతున్న మహిళలు, బాలికలపై జరిగే దాడులు, హింస గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం.
- 1999లో నవంబర్ 25న అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి ప్రకటించింది.
- మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన కోసం నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 (మానవ హక్కుల దినోత్సవం) వరకు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేయాలని 1981లో యునెస్కో ప్రపంచ దేశాలకు పిలుపునివ్వడంతో అన్ని దేశాలు చేపడుతున్నాయి.
- ఉదాహరణకు భారతదేశం Ab Koi Bahana Nahi పేరుతో లింగ ఆధారిత వివక్షను నిర్మూలించాలన్న ఉద్దేశంతో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ జాతీయ ప్రచారాన్ని చేపడుతుంది.
- నయీ చేతన ప్రచార కార్యక్రమం (Nayi Chetna Campaign): గ్రామీణ ప్రాంతాల్లో లింగ సమానత్వంపై అవగాహన కల్పించడం.

**కరెంట్ అఫైర్స్**

**దేశంలో మహిళల పరిస్థితి**

- ఎన్.సి.ఆర్.బి నివేదిక-2024 ప్రకారం... బాలికలు, మహిళలపై 4,45, 526 కేసులు నమోదయ్యాయి. దేశంలో స్త్రీ పురుష అక్షరాస్యతల మధ్య 19.5 పాయింట్ల తేడా ఉంది.
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) చట్టం: ఈ చట్టాన్ని సోషల్ మీడియా, టీవీలు, ఇంటర్నెట్, యూట్యూబ్ వంటి వాటికి వర్తింపచేస్తూ 2000లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) చట్టం చేశారు. ఇందులో సెక్షన్ 67 కింద అసభ్య, శృంగార చిత్రాలను (పోర్నోగ్రఫీ) తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు.
- భారత రాజ్యాంగంలోని ప్రకరణ 21 ప్రకారం, ప్రతి వ్యక్తికి జీవించే హక్కు ఉంది. ఒక మహిళ మీద జరిగిన దాడి ఆమె జీవించే హక్కు పైన, గౌరవంపైన దాడి వంటిది. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకి వస్తుంది.
- ఎస్‌డీజీ లక్ష్యం 5: 2030 నాటికి మహిళలకు, బాలికలకు సాధికారిత, లింగ సమానత్వాన్ని సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఐదోదిగా పేర్కొంది.
- రాజకీయ సాధికారిత సూచికలో దేశం స్థానిక సంస్థల్లో కొంత మెరుగ్గా ఉన్నా విధాన నిర్ణయాలు చేసే పార్లమెంటులో మహిళా ప్రాతినిధ్యం తక్కువగా ఉంది.
- 2024 లోక్ సభ ఎన్నికల్లో 543 స్థానాలలో సుమారు 800 మంది మహిళలు పోటీ చేయగా 74 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 2019 కన్నా 4 సీట్లు తగ్గాయి. మొత్తం 13.6 శాతంగా ఉంది.
- వరల్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు-2024 ప్రకారం భారతదేశం 146 దేశాల్లో 129వ ర్యాంకులో ఉంది. ఈ తిరోగమనం విద్య, రాజకీయ సాధికారితలో క్షీణత ప్రధాన కారణం.
- సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన: ఐక్యరాజ్య సమితి 1948, డిసెంబర్ 10 సార్వత్రిక మానవ హక్కుల ప్రకటనను రూపొందించింది. ఆ ప్రకటనలో ప్రజలందరూ వారి జాతి, మతం, లింగ భేదం లేకుండా విద్య, రాజకీయ, ఆర్థిక హక్కులను, మనిషి గౌరవంగా బతకటానికి కావల్సిన హక్కులన్నింటినీ పొందే హక్కును ప్రకటించింది.
- స్త్రీల పట్ల వివక్షను నిర్మూలించేందుకు 1979 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.ఓ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సు స్త్రీల హక్కులు మానవ హక్కులని పేర్కొంది.
- స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవ హక్కుల్లో అంతర్భాగం అని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలని యు.ఎన్.ఓ పేర్కొంది.
- సమాజంలోని అన్ని రంగాల్లోనూ, అధికారాల్లోనూ, నిర్ణాయాత్మక సంస్థల్లోనూ మహిళలు సమ భాగస్వాములైనప్పుడే హింస లేని సమాజంతోపాటు, అభివృద్ధి, శాంతి, సమానత సాధ్యమని యు.ఎన్.ఓ వెల్లడించింది.

### కొరమీను సంరక్షణకు ప్రత్యేక కేంద్రం




- రాష్ట్ర చేప కొరమీను (కొర్రమట్ట, బొమ్మె, మట్టగిడస) పెంపకాన్ని పెద్దఎత్తున చేపట్టడంతోపాటు వినియోగాన్ని పెంచేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంచిర్యాల జిల్లా ఎల్లంపల్లి జలాశయం వద్ద 30 ఎకరాల్లో రూ.15 కోట్లతో కొరమీను చేపల సంరక్షణ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.
- దేశంలో తొలిసారి జాతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్)కి చెందిన మంచినీటి చేపల పెంపకం సంస్థ సీఐఎఫ్ఏ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్) సాంకేతిక సహకారంతో దీన్ని స్థాపించనుంది.

**కొరమీను**

- రాష్ట్ర చేపగా కొరమీను: ఇది పొడవైన, చదునైన శరీరాన్ని కలిగి ఉంటుంది. దీనిలో పోషకాలు సమృద్ధిగా ఉండటంతో దీన్ని 2016లో ప్రభుత్వం రాష్ట్ర చేపగా గుర్తించింది.

**కొరమీను సంరక్షణకు రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలు**

- ఈ జాతిని కాపాడడానికి, వాటి సంఖ్యని పెంచడానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది.
- మత్స్యశాఖ కొరమీను చేప జన్యువును లఖ్‌నవూలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్‌లో భద్రపరిచింది.

**సంరక్షణ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు ఉద్దేశం**

- కొరమీనుకి ఓ వైపు డిమాండ్ పెరుగుతుండగా... మరోవైపు పెంపకం తగ్గుతుంది. ఇంకోవైపు హైబ్రిడ్ క్యాట్‌ఫిష్‌లు మార్కెట్లోకి వస్తున్నాయి.
- ఈ నేపథ్యంలో కొరమీను ప్రాశస్త్యం చాటేలా, వాటి పెంపకాన్ని, వినియోగాన్ని పెంచేలా కొత్త ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించింది.
- దీని కోసం ప్రతిపాదనలు సమర్పించగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చనుంది.
- ఈ సంరక్షణ కేంద్రంలో కొరమీనుతోపాటు ఆ జాతికే సంబంధించిన బురదమట్టలు, పూలమట్టల రకాల చేపల విత్తన కేంద్రం, పెంపకానికి హాచరీలు ఏర్పాటు చేస్తారు.
- వాటి సంరక్షణ, వ్యాధుల నివారణ కేంద్రం ఉంటుంది. దీని ద్వారా ఉత్పత్తయ్యే పిల్లలను రాష్ట్రవ్యాప్తంగా చేపల పంపిణీ పథకానికి వినియోగిస్తారు.
- మృగశిరకార్తెలో చేప ప్రసాదానికి వాడతారు. వినియోగానికి వీలుగా విక్రయశాలలకు పంపిస్తారు.
- రాష్ట్ర అవసరాలు పోనూ మిగిలితే ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేస్తారు.
- అలాగే, వాటిపై విస్తృత పరిశోధనలు నిర్వహిస్తారు.

### పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం

- భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు 2024, నవంబరు 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి, 26 రోజుల పాటు 19 సమావేశాలు జరుగుతాయి.
- భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ రోజు పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు.

**చర్చకు రానున్న బిల్లులు**

1. **బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, 2024 :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టంతో సహా అనేక కీలక చట్టాలను సవరించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది.
2. **రైల్వేస్ (సవరణ) బిల్లు, 2024 :** భారతీయ రైల్వే బోర్డు చట్టంలోని నిబంధనలను ప్రస్తుత రైల్వే చట్టాల్లో విలీనం చేయడానికి ఉద్దేశించబడింది.
3. **భారతీయ వాయుయాన్ విధేయక్, 2024 :** విమానాల రూపకల్పన, తయారీ కార్యకలాపాలను నియంత్రించడంపై దృష్టి పెడుతుంది.
4. **వన్ నేషన్, వన్ ఎలక్షన్ (ఓఎన్ఓఈ) బిల్లు :** 2029 నాటికి లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధించింది.
5. **వక్ఫ్ (సవరణ) బిల్లు :** వక్ఫ్ నిర్వహణకు సంబంధించిన నిబంధనలను సవరించడం, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ అధికారాల విస్తరణకు సంబంధించినది.
6. **విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లు :** విపత్తు నిర్వహణ నిబంధనల సవరణకు సంబంధించినది.
7. **ఇండియన్ పోర్ట్స్ బిల్లు :** ఓడరేవుల పరిరక్షణ, కాలుష్య నియంత్రణ చర్యలను ప్రస్తావిస్తుంది.
8. **మర్చంట్ షిప్పింగ్ బిల్లు :** అంతర్జాతీయ సముద్ర ఒప్పందాలను పాటించడం లక్ష్యంగా పెట్టుకుంది.
9. గోవా అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్నిర్మాణ బిల్లు, 2024
10. ది బిల్స్ ఆఫ్ ల్యాడింగ్ బిల్లు, 2024
11. ది క్యారేజ్ ఆఫ్ గూడ్స్ బై సీ బిల్లు, 2024
12. ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు, 2024
13. చమురు క్షేత్రాల (నియంత్రణ, అభివృద్ధి) సవరణ బిల్లు, 2024
14. బాయిలర్స్ బిల్లు, 2024
15. రాష్ట్రీయ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు, 2024
16. పంజాబ్ కోర్టుల (సవరణ) బిల్లు, 2024

**భారత పార్లమెంటు సమావేశాలు**

- రాజ్యాంగంలోని ఆర్టికల్ 85 ప్రకారం, భారత పార్లమెంట్ సమావేశాలు సంవత్సరంలో కనీసం రెండుసార్లు నిర్వహించబడతాయి. రెండు సెషన్ల మధ్య కాలపరిమితి ఆరు నెలలకు మించకూడదు

**సమావేశాలు రకాలు**

**బడ్జెట్ సమావేశాలు :** జనవరి చివరి నుంచి ఏప్రిల్ లేదా మే మధ్యలో జరుగుతాయి.

**వర్షాకాల సమావేశాలు :** జూలై నుంచి మూడు వారాల పాటు కొనసాగుతాయి.

**శీతాకాల సమావేశాలు :** నవంబర్ నుంచి డిసెంబర్ వరకు జరుగుతాయి.



**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

### విద్య, ఉద్యోగ సమాచారం

**సెయిల్‌లో...**

దుర్గాపూర్‌లోని సెయిల్ ప్లాంట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 51
- పోస్టులు: నర్స్
- అర్హతలు: జీఎన్ఎం, బీఎస్సీ (నర్సింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: డిసెంబర్ 3, 4, 5
- వెబ్‌సైట్: https://www.sail.co.in

**ఎయిమ్స్‌లో..**

బిలాస్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 123
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్ (నాన్ అకడమిక్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 14
- వెబ్‌సైట్:www.aiimsbilaspur.edu.in

**ఈఎస్ఐసీలో..**

కలబురగిలోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 57
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: డిసెంబర్ 17
- రిజిస్ట్రేషన్ తేదీ: డిసెంబర్ 16
- వెబ్‌సైట్: https://mckalaburagi.esic.gov.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# తెలంగాణలో లభించిన తొలి తెలుగు పద్య శాసనం?




**నవంబర్ 30 తరువాయి**

23. కింది వాటిని జతపరచండి

| అధికారులు | విధులు |
|---|---|
| 1. హిరణిక | ఎ. పన్నులు వసూలు చేసే అధికారి |
| 2.రజక | బి. న్యాయ మూర్తి |
| 3. రజ్జు గాహక | సి. భూ సర్వే అధికారి |
| 4. భాండాగారిక | డి. కోశాధికారి |

1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

24. కింది ఏ రాజు నాణేలపై నాలుగు వైపుల వృత్తాల మధ్యలో శిలువ లాంటి గుర్తు ఉన్న ఉజ్జయిని చిహ్నం ఉంది?
ఎ. మొదటి శాతకర్ణి
బి. శిముకుడు
సి. వాశిష్టపుత్ర స్కంధ శాతకర్ణి
సి. గౌతమీపుత్ర శాతకర్ణి
ఇ. కుంత శాతకర్ణి
1. బి, డి  2. ఎ, సి
3. ఎ, బి, సి, డి  4. ఎ, బి, సి, డి, ఇ

25. కింది వాటిలో శాతవాహనులకు రాజధానిగా ఉండని ప్రాంతాలను గుర్తించండి?
ఎ. ధాన్య కటకం  బి. కొండాపూర్
సి. కోటిలింగాల  డి. ఏకశిలా నగరం
ఇ. ప్రతిష్ఠానపురం  ఎఫ్. జగ్గయ్యపేట
జి. శ్రీకాకుళం
1. డి, జి  2. సి, ఇ, జి
3. ఎ, ఇ, జి  4. డి, ఎఫ్

26. కింది వాటిలో నానాఘాట్ బౌద్ధ గుహలో లభించిన ప్రతిమల్లో లేనివారిని గుర్తించండి
1. మొదటి శాతకర్ణి , అతని తండ్రి సిముక
2. సిముకుని సోదరుడు కన్హ
3. నాగానిక, ఆమె తండ్రి త్రణ కైరో
4. యువరాజులు వేదసిరి, కుమార శాతవాహన, హకుసిరి, శతసిరి

27. కింది వాటిలో నాగార్జున కొండలో లభించిన శిల్పాల్లో లేనిది గుర్తించండి
ఎ. రాజ పట్టాభిషేక మహోత్సవ శిల్పం
బి. రాజు ధనాన్ని బౌద్ధ భిక్షువులకు దానం చేసే శిల్పం
3. రాజు 8 మందితో సన్యాస ఆశ్రమానికి వెళ్లే శిల్పం
డి. ఐదుగురు రాణులు వారిస్తున్న రాజు బుద్ధునికి సాష్టాంగ నమస్కారం చేసే శిల్పం
1. ఎ, డి  2. ఎ
3. సి  4. ఎ,బి

28. వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయాన్ని నిర్మించిన రాజులుగా ఎవరిని గుర్తించవచ్చు?
ఎ. మొదటి నరసింహుడు
బి. మహా మండలేశ్వర రాజాదిత్యుడు
సి. మూడో అరికేసరి
డి. రెండో బద్దెగుడు
1. ఎ, బి  2. ఎ, సి
3. బి, సి  4. సి, డి

29. ఈ కింది వాక్యల్లో సరైనవి గుర్తించండి
ఎ. మూడో కుసుమాయుధుడు వేసిన కురవి శాసనం తెలంగాణలో లభించిన తొలిగద్య శాసనం
బి. జినవల్లభుడు వేసిన కురిక్యాల శాసనం తెలంగాణలో లభించిన తొలి తెలుగు పద్య శాసనం
1. ఎ  2. బి
3. ఎ, బి  4. పై రెండు కావు

30. కింది శాసనాలు, అవి ప్రధానంగా అందిస్తున్న సమాచారాన్ని జతపరచండి
ఎ. ద్రాక్షారామ శాసనం
1. వ్యాపార, వాణిజ్య సమాచారం
బి. త్రిపురాంతక శాసనం
2. రెండో ప్రోల రాజు మరణం
సి. చందుపట్ల శాసనం
3. కాయస్థ అంబదేవుడి విజయాలు
డి. మోటుపల్లి శాసనం
4. రుద్రమదేవి మరణం
1. ఎ-2, బి-3, సి-4, డి-1
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-3, బి-4, సి-1 డి-2
4. ఎ-1, బి-2, సి-3, డి-4

31. ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల నాయకత్వంలో జరిగిన ఉద్యమాలను కాలానుక్రమంలో తెలపండి.
ఎ. తెలంగాణ విద్యార్థి ఘర్షణ
బి. చలో అసెంబ్లీ
సి. తెలంగాణ విద్యార్థి మహాగర్జన
డి. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించిన విద్యార్థుల పొలికేక
1. ఎ, బి, సి, డి  2. సి, డి, బి, ఎ
3. బి, ఎ, డి, సి  4. సి, బి, ఎ, డి

32. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వ్యక్తులు, సంఘటన స్థలాలను జతపరచండి

| | |
|---|---|
| 1. శ్రీకాంతాచారి | ఎ. కామారెడ్డి |
| 2. యాది రెడ్డి | బి. ఉస్మానియా క్యాంపస్ |
| 3. వేణుగోపాల రెడ్డి | సి. పార్లమెంట్ ముందు |
| 4. కానిస్టేబుల్ కిష్టయ్య | డి. ఎల్బీనగర్ చౌరస్తా |

1. ఎ-4, బి-3,సి-2,డి-1
2. ఎ-2,బి-1,సి-4.డి-3
3. ఎ-3,బి-1,సి-4,డి-2
4. ఎ-1,బి-2,సి-3,డి-4

33. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి
1. వీరనాట్య-వైష్ణవులు దేవాలయాల్లో ప్రదర్శించే నృత్యం
2. జోగు వారి నృత్యం- శవ యాత్రలో చేసే నృత్యం
3. గరగ నృత్యం- కుండనుతలపై పెట్టుకుని చేసే నృత్యం
4. యక్షగానం- వీధి బాగోతం

34. గిరిజన నృత్యాలకు సబంధించి కింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| ఎ. రేలాట | 1. చెంచులు |
| బి. కొమ్ము నృత్యం | 2. గోండులు |
| సి. గుస్సాడి నృత్యం | 3. కోయలు |
| డి. నెమలి నృత్యం | 4. భద్రాచల మన్యంలోని గిరిజనులు |

1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-3, బి-2, సి-1, డి-4
3. ఎ-2, బి-4, సి-1, డి-2
4. ఎ-1, బి-2, సి-3, డి-4

35. తెలంగాణలోని సంప్రదాయ నృత్యాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| ఎ. గంగిరెద్దులాట | 1. పూజ గొల్లలు |
| బి. వీరనాట్యం | 2. జంగాలు |
| సి. బీరన్న కథలు | 3. కుర్మ కులస్థులు |
| డి. బైండ్ల నృత్యం | 4. దళితులు |

1. ఎ-1, బి-4, సి-2, డి-3
2. ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-2, బి-4, సి-3, డి-1
4. ఎ-4, బి-3, సి-2, డి-1

36. కింది వ్యాఖ్యలను జతపరచండి

| | |
|---|---|
| ఎ. పానాది | 1. ఆహారం (నైవేద్యం) |
| బి. బతుకమ్మ | 2. తోవ (మార్గం) |
| సి. బోనాలు | 3. నృత్యం |
| డి. గుస్సాడి | 4. పూలు |

1. ఎ-2,బి-4,సి-1,డి-3
2. ఎ-1,బి-2,సి-3,డి-4
3. ఎ-3, బి-2, సి-4,డి-1
4. ఎ-4, బి-3, సి-2, డి-1

37. కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| ఎ. సిద్ధుల గుట్ట జాతర | 1. ఆంజనేయ స్వామి |
| బి. సింగరాయ జాతర | 2. లింగమంతుల స్వామి |
| సి. మన్నెంకొండ జాతర | 3. లక్ష్మీ నరసింహ స్వామి |
| డి. దురాజుపల్లి జాతర | 4. సిద్ధేశ్వర స్వామి |

1. ఎ-4, బి-3, సి-1, డి-2  2. ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-3, బి-2, సి-1, డి-4  4. ఎ-4, బి-3, సి-2, డి-1

38. కింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| ఎ. పేరిణి నృత్యం | 1. గోండులు |
| బి. థింసా | 2. వేగవంతమైన నృత్యం |
| సి. పిట్టలదొర | 3. బబ్బున్ ఖాన్ |
| డి. అద్రక్ కె. పంజే | 4. బుడగ జంగాలు |

1. ఎ-2,బి-1,సి-4,డి-3  2, ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-3, బి-2, సి-1, డి-4  4. ఎ-4, బి-3, సి-2,డి-1

39. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టాలు అవి జరిగిన తేదీలను జతపరచండి

| | |
|---|---|
| ఎ. సింగరేణి యాత్ర | 1. 2013 మార్చి 21 |
| బి. సాగర హారం | 2. 2011 నబంర్ 9 |
| సి. సడక్ బంద్ | 3. 2013 జూన్ 14 |
| డి. ఛలో అసెంబ్లీ | 4. 2012 సెప్టెంబర్ 30 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4  2. ఎ-2, బి-4, సి-1, డి-3
3. ఎ-3, బి-2, సి-4, డి-1  4. ఎ-4, బి-3, సి-2, డి-1

40. తెలంగాణ ఉద్యమంలో ఆత్మహత్య చేసుకున్న వారిని వారు అమరులైన రోజును జతపరచండి

| | |
|---|---|
| ఎ. సిరిపురం యాదయ్య | 1. 2009, డిసెంబర్ 3 |
| బి. శ్రీకాంతాచారి | 2. 2009, డిసెంబర్ 1 |
| సి. ఇషాన్ రెడ్డి | 3. 2010, ఫిబ్రవరి 20 |
| డి. కృష్ణయ్య | 4. 2010, జూలై 31 |

1. ఎ-1, బి-2, సి-3,డి-4  2. ఎ-2, బి-3, సి-1, డి-4
3. ఎ-3, బి-1, సి-4, డి-2  4. ఎ-4, బి-3, సి-2, డి-1

41. ఈ కింది వాటిని జతపరచండి.

| కమిటీలు/ కమిషన్లు | సంవత్సరాలు |
|---|---|
| ఎ. జె.వి.పి. కమిటీ | 1. 1948 |
| బి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ | 2. 1949 |
| సి. ఎస్.కె.ధార్ కమిటీ | 3. 1953 |
| డి. వాంఛూ కమిటీ | 4. 1955 |

1. ఎ-2, బి-4, సి-1, డి-3  2. ఎ-4. బి-3, సి-2, డి-1
3. ఎ-3, బి-2, సి-4, డి-1  4. ఎ-1, బి-2, సి-3, డి-4

42. కింది వాటిని జతపరచండి.

| గిరిజన తెగలు | వారు నివసించే ప్రాంతాలు |
|---|---|
| 1. కొండరెడ్లు | ఎ. మహబూబ్‌నగర్ |
| 2. పర్ధాన్లు | బి. ఆదిలాబాద్ |
| 3. రాచ కోయలు | సి. ఖమ్మం |
| 4. చెంచులు | డి. ఖమ్మం ఏజెన్సీ ప్రాంతం |

1. ఎ-2, బి-3, సి-1 డి-4
2. ఎ-4, బి-3, సి-2,డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-3, బి-2, సి-4, డి-1

43. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఖమ్మంలో ప్రారంభమైన దీక్షకు సంబంధించి సరైనవి గుర్తించండి.
ఎ. అన్నా బత్తుల రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు
బి. ఎమ్మెల్యేలు టి. పురుషోత్తమరావు, రజబ్ అలీ దీక్షకు మద్దతునిచ్చారు
సి. ఖమ్మం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కవి రాజ మూర్తి కూడా నిరాహార దీక్షలో పాల్గొన్నారు
1. ఎ, సి  2. బి, సి
3. ఎ, బి  4. పైవన్నీ సరైనవే

44. కింది వాటిని కాలనుక్రమంలో అమర్చండి.
ఎ. ప్రెసిడెన్షియల్ ఆర్డర్
బి. 6 సూత్రాల పథకం
సి. 5 సూత్రాల పథకం
డి. 8 సంవత్సరాల పథకం
1. ఎ, బి, సి, డి  2. ఎ, డి, సి, బి
3. డి, సి, బి, ఎ  4. బి, ఎ, డి, సి

45. కింద పేర్కొన్న తేదీలు, వాటి ప్రాముఖ్యతలను జతపరచండి.

| | |
|---|---|
| ఎ. 2000,ఆగస్టు 28 | 1. తెలంగాణ మంత్రుల రాజీనామాలు |
| బి. 2003, జూన్ 11 | 2. బషీర్బాగ్ కాల్పులు |
| సి. 2005, ఆగస్టు 22 | 3. పోలవరం గర్జన-భద్రాచలం |
| డి. 2006, ఫిబ్రవరి 12 | 4. 610-జీవో అమలు కోసం ధర్నా |

1. ఎ-2,బి-4,సి-1,డి-3
2. ఎ-4,బి-3,సి-2, డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-3, బి-4, సి-2, డి-1

46. కుమ్రం భీం తిరుగుబాటుకు సంబంధించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి
ఎ. కొమరం భీం ఆసీఫాబాద్ జిల్లా సంకేపల్లిలో జన్మించాడు
బి. రాజు గోండ్ స్ఫూర్తితో గిరిజనులపై జరిగే ఆకృత్యాలను ఎదిరించాడు
సి. కొమరం భీం తిరుగుబాటు దశాబ్ద కాలం కొనసాగింది.
డి. 1940 అబ్దుల్ సత్తార్ అనే తాలూకాదార్ కొమరంభీంను చంపించాడు
1. ఎ, బి, డి  2. ఎ, సి, డి
3. బి, సి, డి  4. పైవన్నీ సరైనవే

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 23.3 | 24.3 | 25.4 | 26.2 |
| 27.2 | 28.1 | 29.3 | 30.1 |
| 31.2 | 32.1 | 33.1 | 34.1 |
| 35.2 | 36.1 | 37.1 | 38.1 |
| 39.2 | 40.3 | 41.1 | 42.4 |
| 43.4 | 44.3 | 45.1 | 46.1 |



డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్